క్లుప్తంగా

ఉపాధి పనులు మేటీకి అప్పగింత

మరికల్: మండలంలోని కన్మనూర్ ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాల కారణంగా తొలగించిన ఫీల్డ్‌అసిస్టెంట్ స్థానంలో మేటీని నియమించి ఉపాధి పనులు చేయిస్తున్నట్లు ఏపీఓ ఊషన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్మనూర్‌కు చెందిన శ్రీనివాస్ మేటీ గా ఎంపిక చేయడం జరిగిందని, ఇప్పటి నుంచి ఉపాధి పనులను కూలీల ద్వారా చేయించడం, కొత్త పనులు గుర్తించడం జరుగుతుందన్నారు. ఉపాధి పనుల్లో ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని ఏపీఓ తెలిపారు.

గుర్లపల్లిలో పాఠశాల తనిఖీ

మక్తల్: మండలంలోని గుర్లపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంపీఎల్ఎం రాజు శనివారం తనిఖీ చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రావణి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలలో అడ్మిషన్లకు ఆహ్వానం

ధన్వాడ: తెలంగాణ మోడల్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం ఎంట్రెన్స్ పరీక్షల తేదీలు వచ్చేశాయి. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల ఎంపిక కోసం ఈ నెల 6వ తేదీ నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఆశ్రా తెలిపారు. ఇందుకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూ క్యాటగిరి చెందిన వారు రూ.125, ఇతరులు రూ.200 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న వారు ఏప్రిల్ 3వ తేదీ నుంచి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 13న ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

సైన్స్‌ఫెయిర్‌లో రాష్ట్రస్థాయికి ఎంపిక

ధన్వాడ: నారాయణపేటలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజేందర్, సిద్దు ఏర్పాటు చేసిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైందని హెచ్ఎం నరసింహాచారి తెలిపారు. పాఠశాల నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషకరంగా ఉందని, రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థి ప్రతిభ కనబడుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

పెద్దజట్రం విద్యార్థికి మొదటి బహుమతి

ఊట్కూరు: నారాయణపేట పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పెద్దజట్రం విద్యార్థిని మాధురి ప్రథమ బహుమతి సాధించింది. వ్యర్థ పదార్థాల ప్రదర్శనలో ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి గెలుపొందింది. విద్యార్థినికి కలెక్టర్ సిక్తాపట్నాయక్ బహుమతి అందించారు. పాఠశాల బృందం ప్రధానోపాధ్యాయురాలు గౌరబ్బ, ఉపాధ్యాయులు బసవరాజు, బాలప్ప విద్యార్థినిని అభినందించారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

మద్దూరు: అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మండల కేంద్రంలో శనివారం కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు భూమి పూజ చేశారు. కొన్ని రోజులుగా ఇన్స్‌పెక్షన్ బంగ్లాలో కొనసాగుతున్న అంగన్‌వాడీ పాఠశాల నేడు శాశ్వత భవనానికి రూ. 20లక్షలతో నిర్మించేందుకు స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్, జనార్దన్, మాదవ రెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, మల్లు పాల్గొన్నారు.

యాదవుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

మరికల్: యాదవులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించడం కోసం తనవంతు కృషి చేస్తామని అఖిల భారత యాదవ సంఘం యువజన అధ్యక్షులు కృష్ణయ్య అన్నారు. మండలంలోని పెద్దచింతకుంటలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కృష్ణయతో పాటు మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రాములుయాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లెల హరీశ్‌ను గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన పీఏసీఎస్ అధ్యక్షుడు

మద్దూర్: కొత్త సంవత్సరం వేడుకల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను పీఏసీఎస్ అధ్యక్షుడు నరసింహ శనివారం జిల్లా కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గుండుమాల్, కొత్తపల్లి మండలాలకు పోలీస్ స్టేషన్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌రెడ్డి, కృష్ణానాయక్, రవిందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ముగిసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

నారాయణపేట ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సైన్స్ మేళాలో ప్రధాన అంశం అయినా సుస్థిర భవిష్యత్ కోసం సైన్స్ అండ్ టెక్నాలజీలోని ఏడు ఉప అంశాలలో సీనియర్, జూనియర్ విభాగంలో దాదాపు 145 ప్రదర్శనలు వచ్చాయి. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనలు తిలకించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రెండు రోజులపాటు నిర్వహించిన మొదటి ఈవెంట్‌ను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమష్టి కృషితో విజయవంతం చేశారని అభినందించారు. డిగ్రీ కళాశాలలో 16 గదులలోని 145 ప్రదర్శనలు అన్ని మండల, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు చక్కటి ప్రదర్శన ప్రదర్శించారన్నారు. అన్నింటికి సైన్స్‌యే మూలమని, పిల్లలు విద్యార్థి దశ నుంచే సైన్స్‌పై మక్కువ చూపించాలన్నారు. సైన్స్‌ఫేర్‌లో గెలుపొందిన వారందరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. డీఈఓ గోవిందరాజులు మాట్లాడారు. విద్యార్థులలో సైన్స్‌పట్ల జిజ్ఞాసను పెంచి వారిలో ఉండే సృజనాత్మకత వెలికితీసి వారు తయారు చేసే ప్రదర్శనలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని హితవు పలికారు. జిల్లా ఏర్పడిన తర్వాత ఇది 3వ జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్ అని, 20 కమిటీలతో సైన్స్‌ఫేర్ కొనసాగిందని జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించిన వారు మాత్రమే ఈ నెల 7నుంచి 9వ తేదీ వరకు జడ్చర్లలోని పోలేపల్లి సెజ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి యోగానంద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ వసంత, జిల్లా పాఠశాలల మధ్యాహ్న భోజన సమన్వయకర్త యాదయ్యశెట్టి, అన్ని మండలాల ఎంఈఓలు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయ, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్



ప్రదర్శనలను సందర్శిస్తున్న కలెక్టర్

విద్యా ప్రగతికి సమష్టిగా కృషి చేయాలి

నారాయణపేట ఎడ్యుకేషన్: జిల్లాలో విద్యా ప్రగతికి సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ శిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఉపాధ్యాయులు నూతన సంవత్సరంలో విద్యార్థుల సంపూర్ణ వికాసం కోసం పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, తపస్ రాష్ట్ర నాయకులు గుంపు బాల్‌రాజ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి షేర్ క్రిష్ణారెడ్డి, నరసింహ, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, యాదయ్యశెట్టి, జిల్లా నాయకులు శీనివాస్‌రెడ్డి, బస్వరాజ్, శేషప్ప, దామరగిద్ద, క్రిష్ణా అధ్యక్షులు శ్రీనివాస్, క్రిష్ణ పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ

- భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



విద్యార్థులకు బెల్టులు అందజేసిన చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి

నారాయణపేట: శరీర దారుఢ్యానికి, మానసిక వికాసానికి, ఆత్మరక్షణకు కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్‌కుమార్ రెడ్డి అన్నారు. కేశవ్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఫౌండర్ వ్యవస్థాపకులు కేశవ్ మాస్టర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కరాటే విద్యార్థులకు శనివారం నారాయణపేట పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో బెల్టుల ప్రదానోత్సవం నిర్వహించారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడాల్లో , కరాటేలో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేశవ్ కరాటే అకాడమీ ఆల్‌ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్, అనురాధ, మహేశ్వరి, రాకేష్, వైశాలి, ఆరాధ్య, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్‌రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రుద్రారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం పోలీసులు

మద్దూరు: మండలంలోని మోమినాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలపై సెల్‌ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్‌షిప్ లక్షణాలపై వివరించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ.. పాఠశాల, కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే పేట షీటీం సెల్‌నం 8726703988 సమాచారం ఇవ్వాలని కోరారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. షీటీం పోలీసులు ఎన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతోనే ప్రమాదాల నివారణ

నారాయణపేట రూరల్: వాహన డ్రైవర్లు ఏకాగ్రతతో వ్యవహరిస్తే ప్రమాదాలు నివారించేందుకు ఆస్కారం ఉంటుందని డీటీఓ మేఘా గాంధీ అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శనివారం నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని, సెల్ ఫోన్ ఉపయోగించరాదన్నారు. వాహనం నడిపే సమయంలో ఏకాగ్రతను పూర్తిగా రోడ్డుపై ఉంచాలని, అతివేగం నిరోధించాలన్నారు. బస్సులో 50 మంది ప్రయాణికులు, కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనం తోలాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. బస్సును బయటికి తీసుకొని వెళ్లే ముందే కండిషన్ చెక్ చేసుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, ప్రమాదాలకు ఆస్కారం ఉండటంతో పాటు శిక్ష అర్హులు అవతారన్నారు. కార్యక్రమంలో డీఎం లావణ్య, సీఐ అలివేలమ్మ, ఎం ఎఫ్ చంద్ర నాయక్, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపోలో మాట్లాడుతున్న డీటీఓ

కన్నడ అభివృద్ధి సంస్థ నుంచి ప్రశంసాపత్రాలు



ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులను అభినందిస్తున్న గడినాడ సంఘం నాయకులు

కృష్ణా: మండలంలోని కన్నడ మీడియం విద్యార్థులు ఇటీవల పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో శనివారం హైదరాబాద్‌లోని సిల్వర్‌జూబ్లీ హాల్లో కన్నడ అభివృద్ధి సంస్థ నుంచి ప్రశంసా పత్రాలు, ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున అందించినట్లు ఎంఈఓ నిజామొద్దీన్, కన్నడ బాషా సంఘం అధ్యక్షుడు రాంలింగప్పలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని కన్నడ మీడియంలో 10వ తరగతి, ఇంటర్ మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కన్నడ అభివృద్ధి సంస్థ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కృష్ణా మండలంలోని 7గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గడినాడ కన్నడ సంఘం నాయకులు అమర్‌కుమార్ దీక్షిత్, రంగరావ్, నాగరాజ్, నాగభూషణంలు విద్యార్థులను అభినందించారు.

లలితాబాయి సేవలు చిరస్మరణీయం

నారాయణపేట రూరల్: దివంగత మున్సిపల్ చైర్ పర్సన్ లలితాబాయి నామాజీ సేవలు చిరస్మరణీయమని బీజేపీ జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు కొత్త కాపు రతంత్‌పాండు రెడ్డి అన్నారు. శనివారం లలితాబాయి నామాజీ స్వగృహంలో 18వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్య యాదవ్, రఘు రామయ్య గౌడ్, వెంకటయ్య, రఘు, రమేష్, రఘువీర్ యాదవ్, నర్సింహులు, వెంకట్రాములు, లక్ష్మి, రాము ఆశప్ప గోపాల్, శ్రీనివాస్ చలపతి, సూర్యకాంత్, గోపాల్ సత్యనారాయణ, సంతోష్ పాల్గొన్నారు.



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉపాధి హామీ కూలీల మండల కమిటీ ఎన్నిక

మాగనూర్: మాగనూర్ మండలం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సీనియర్ కూలీల సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షుడిగా కురువ మారెప్ప, ఉపాధ్యక్షుడిగా అమ్మపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శిగా సోమలింగం, కార్యదర్శిగా గణేష్, సభ్యులుగా సందీప్, జగదీష్, వెంకటేష్, వెంకటేష్ యాదవ్, ఆంజనేయులు, హుస్సేన్, మరికొందరితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఎస్సీ హాస్టల్ భూమిని సర్వే చేయాలి



ధన్వాడ: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ స్థలాన్ని ఆక్రమించి భవన నిర్మాణం చేస్తున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్ అన్నారు. శనివారం తహసీల్దార్ సింధుజాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ కోసం కేటాయించిన భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే ఎస్సీ హాస్టల్ భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని ఫిర్యాదు చేశారు. ఇందులో సోషల్ మీడియా ఇన్‌చార్జి అశోక్, నాయకులు అజయ్, బాల్‌చందర్, వెంకటయ్య పాల్గొన్నారు.

సింగారంలో పశువైద్య శిబిరం

నారాయణపేట రూరల్: పశువుల్లో కృత్రిమ గర్భధారణ వల్ల మేలు జాతి సంతతి పొందవచ్చని జిల్లా పశు సంవర్ధక అధికారి ఈశ్వర్ రెడ్డి అన్నారు. నారాయణపేట మండలం సింగారం గ్రామంలో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో గర్భకోశ, చూడి పరీక్షల శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో డాక్టర్ ఈశ్వర్ రెడ్డి పశువులను పరీక్షించిన అనంతరం పాడి పోషకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాడిరైతులకు కాల్షియం టానిక్, మినరల్ మిక్షర్, డీవర్మింగ్ ట్యాబెట్లను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అనిరుధ్ ఆచార్య, డాక్టర్ రాఘవేందర్ గౌడ్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ స్రవంతి, మహేష్, గోపాలమిత్ర సూపర్ వైజర్ ఉత్తేజ్ కుమార్, గోపాలమిత్రలు మశప్ప, సతీష్, బిక్యానాయక్ పాల్గొన్నారు.

రైతు సమస్యలను పరిష్కరించాలి

ఊట్కూరు: రైతు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐయూకేఎస్ జిల్లా నాయకులు బాబు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో జనవరి–9 డిమాండ్ డే వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీని సమగ్రంగా అమలు చేయాలని, ఇళ్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అంజప్ప, లింగప్ప, తిప్పయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

కొత్తపల్లి: గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి చెందిన సంఘటన శుక్రవారం కొత్తపల్లి మండలం ఎక్కామేడ్‌లో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అల్లీపురం నర్సప్ప (55) రాత్రి బోజనం తరువాత అస్వస్తతకు గురై గుండెపోటుతో మృతి చెందాడు.

ఉత్సవాలకు మైసమ్మ ఆలయం ముస్తాబు

దామరగిద్ద: మండల కేంద్రంలో వెలసిన మైసమ్మ ఉత్సవాలకు ఆలయాన్ని అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దారు. దాత వన్నాడ వెంకటప్ప అందించిన రూ.5లక్షల విరాళంతో ఆలయ శిఖరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు అమ్మవారి జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గజలప్ప, ఆనంద్, ఈరప్ప తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు. భోనాలు, ప్రత్యేక భజనలు, పోలుజల్లె కార్యక్రమం రెట్టపట్ల క్రీడాపోటీలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంఆ దాత వన్నాడ వెంకటప్పకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.



శోభాయమానంగా తీర్చిదిద్దిన్న ఆలయ శిఖరం

జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు ప్రారంభం



మక్తల్లో జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు ప్రారంభిస్తున్న క్రీడల జిల్లా అధికారి వెంకటేష్‌శెట్టి

మక్తల్: పట్టణంలో జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు క్రీడల శాఖ జిల్లా అధికారి వెంకటేష్‌శెట్టి, ప్రధాన కార్యదర్శి గోపాలం శనివారం ప్రారంభించారు. ఈనెల 6 నుంచి 8 వరకు ప్రథమ, ద్వితీయ స్థానంలో గెలుపొందిన వారు హైదరాబాద్‌లోని కీసరలో జరిగే క్రీడల్లో పాల్గొంటారని అన్నారు. ఈ పోటీలను జిల్లాస్థాయి సైక్లింగ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పిడిలే విష్ణువర్ధన్‌రెడ్డి, నరేష్, ఈశ్వర్, రాకేష్, విద్యాసాగర్, లావణ్య, దీప, శ్రీలత, రమేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

మక్తల్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోవిందురాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు దాదాపు 65 వేల మంది పని చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కరైమ్ క్రిష్ణ, సయ్యద్‌జాకీర్, టీమూర్తి, వెంకటగిరి, మారెప్ప, కురుమూర్తి, అనిత, రాఘవరెడ్డి, అమర్, షరీఫ్, ఆనంద్‌కుమార్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



మక్తల్ మున్సిపల్ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న గోవిందురాజ్

9న డిమాండ్ డే పోస్టర్ విడుదల



మక్తల్లో పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

మక్తల్: జనవరి 9, 2025న డిమాండ్ డేగా జరపాలని ఏఐయూకేఎస్ జిల్లా అధ్యక్షుడు భగవంతు అన్నారు. శనివారం మక్తల్‌లో ఐబీల్లో పోస్టర్ విడుదల చేశారు. 2014 నుంచి వ్యవసాయ కూలీల వాస్తవ వేతనాలు ప్రతి సంవత్సరం 13శాతం తగ్గాయన్నారు. వ్యవసాయ కార్మికులు, చిన్న, సన్నకారు మధ్యతరగతి రైతులకు పూర్తి రుణమాఫీ, కొత్త రుణాల కోసం మోదీ పాలన ఎందుకు ఖచ్చితమైన చర్యలు తీసుకోవడంలేదన్నారు. జనవరి 9, 2025న అల్ ఇండియా డిమాండ్ డే గా జరుపాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మహమూద్, పరశురాంగౌడ్, చెన్నకేశగౌడ్, బీమన్న, నర్సింహులు, చంద్రశేఖర్, హన్మంతు, నర్సింహ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష

నారాయణపేట టౌన్: పదో తరగతి విద్యార్థులకు గాంధీ గోబల్ ఫ్యామిలీ అండ్ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ వేదిక సంయుక్తంగా జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష నారాయణ పేటలోని ద్వారక స్కూల్లో నిర్వహించారు. ఈ ప్రతిభ పరీక్షలకు జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాలల నుంచి 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు..తెలుగు మీడియంలో వి.అక్షయ(జెడ్పీహెచ్ఎస్, పల్లెర్ల), ఎస్.కల్యాణి(జీహెచ్ఎస్, మార్కెట్ లైన్), జి.రామేశ్వరి(జెడ్పీహెచ్ఎస్, పల్లెర్ల) ఇంగ్లిష్ మీడియంలో నిహారిక (జెడ్పీహెచ్ఎస్, కోస్గి)ఎన్.పవన్(జెడ్పీహెచ్ఎస్, మద్దూర్) విష్ణుప్రియ(జెడ్పీహెచ్ఎస్, కోస్గి)లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. అంతకుముందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ వేదిక అధ్యక్ష, కార్యదర్శులు రవి, కనకప్పలతో కలిసి జిల్లా విద్యాధికారి గోవిందరాజులు పశ్నాపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో పలువురు మండల విద్యాధికారులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలి

కోస్గి రూరల్: ఎన్నో సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ శ్రమకు తగ్గ వేతనాలు అందించడం లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్మికులతో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో 65 వేలమంది కార్మికులు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్నారన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ కల్పించడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు. రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్‌సీ ప్రకారం కనీస వేతనం రూ.26000 అందించాలని కోరారు. కార్యక్రమంలో దశరథ్, నారాయణ, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కోస్గి రూరల్: తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల్లో ఆర్థిక భరోసా నింపేందుకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ శనివారం చేపట్టారు. మండలంలోని ముక్తిపాడ్ గ్రామానికి చెందిన బుర్రగాళ్ల లక్ష్మికి రూ.40వేలు, ఈడ్గి లక్ష్మికి రూ.50వేలు, నాగసాన్‌పల్లికి చెందిన అనంతమ్మకు రూ.50వేలు, ముశ్రీఫాకు చెందిన గోరిబేగంకు రూ.42వేలు, గుండ్లా వీరన్నకు రూ.లక్ష, షాహీనా బేగంకు రూ.85వేలు, మీర్జాపూర్‌కు చెందిన హరీష్ కుమార్‌కు రూ.29వేలు, బిజ్జారంకు చెందిన వెంకటయ్యకు రూ.51వేలు, సర్జఖాన్‌పేట్‌కు చెందిన హన్మంతుకు రూ.లక్ష, పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన రాములుకు రూ.57వేలు, మున్నర్‌వీధికి చెందిన సావిత్రమ్మకు రూ.లక్ష చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ పెద్దగా ఆర్థికంగా ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు.



పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



కృష్ణా: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ దయాకర్‌రెడ్డి పీఆర్‌టీయూ టీఎస్ 2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఆ సంఘం మండల అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేయడంతో పాటూ ప్రభుత్వం నుంచి తమ సమస్యలను పరిష్కరించుకునే విధంగా తమ సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనిల్‌గౌడ, నల్లె శివరాజ్, అజయ్ పాల్గొన్నారు.

నిబంధనలు పట్టావా?



మాగనూర్: కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్లపైకి రావడంతో రహదారులు ధ్వంసమవుతున్నాయి. ట్రాక్టర్లు కేజీవీల్స్‌తో రోడ్లపైకి రావొద్దని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ యాజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో రోడ్లు ధ్వంసమై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం యాసంగి వరినాట్లు జోరుగా సాగుతుండటంతో ఈ సమస్య మరి ఎక్కువైందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి ఇలాంటి వారిపై ప్రత్యేక నజార్ వేసి గుర్తించాలని వాహనాదారులు కోరుతున్నారు.